సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 09 మే 2024 | పేజీలు 8

## కర్నూలు చేరుకున్న

# ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు

- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జి.సృజన

కర్నూలు,
మేజర్‌న్యూస్ ప్రతినిధి :

ఎన్నికల ప్రత్యేక వ్యయపరిశీలకులు రిటైర్డ్ ఐఆర్ఎస్ నీనానిగమ్ బుధవారం కర్నూలుకు చేరుకున్నారు. స్థానిక త్రిగుణ హోటల్‌కు చేరుకున్న ఆయనకు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ సృజన మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా నీనానిగమ్‌కు పుష్పగుచ్ఛం అందించారు.



ప్రత్యేక ఎన్నికల పరిశీలకులుగా కర్నూలు జిల్లాకు వచ్చిన నీనా నిగంకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ జి. సృజన

## కాటసానికి

# కలిసొచ్చేనా?



బనగానపల్లె వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి

- గత ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం
- గెలిపించేవారు దూరమైనట్లేనా?
- వెంటాడుతున్న అభియోగాలు
- ఏటికి ఎదురీదుతున్నట్లేనా?
- స్వయంకృతాపరాధాలు కొంపముంచ బోతున్నాయా?
- గట్టి పోటీ ఇస్తున్న బీసీ
- బనగానపల్లెలో హోరాహోరీ
- బనగానపల్లె నియోజకవర్గం పై సూర్య ప్రత్యేక కథనం

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**
బనగానపల్లె నియోజకవర్గంలో కీలమైన అవుకు మండలంలో 2019 ఎన్నికల్లో కాటసాని అండగా నిలిచిన చల్లా కుటుంబం ఇప్పుడు చీలి పోయింది. ఆ ఎన్నికల్లో కాటసానికి తోడు నిలిచిన చల్లా రామకృష్ణారెడ్డి ఆ తర్వాత కన్ను మూయడంతో ఈ పరిస్థితి నెలకొంది. చల్లా రామకృష్ణారెడ్డి వారసునిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన చల్లా భగీరథరెడ్డి కూడా హఠాత్తుగా మరణించడంతో కుటుంబంలో కలహాలు వీధికెక్కాయి.భగీరథరెడ్డి సతీమణి మిగతా 2లో

బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కంచుకోటలాంటిది. ప్రజారాజ్యం టికెట్‌పై పోటీ చేసినా... వైకాపా అభ్యర్థిగా బరిలోకి దిగినా గెలుపు ఆయనదే. మరి 2024 ఎన్నికలు ఆయనకు కలసిస్తోయా? ఆయన విజయతీరం వైపు ప్రయాణిస్తారా? అన్నది అత్యంత ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లోనూ వైకాపా టికెట్‌పై కాటసాని పోటీ చేస్తోంటే తెదేపా అభ్యర్థిగా ఆయన పాత ప్రత్యర్థి బిసి జనార్ధన్‌రెడ్డి (బిసిజెఆర్) బరిలో ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఉధృతంగా వీచిన ఫ్యాన్ గాలిలో భారీ మెజారిటీతోనే కాటసాని రామిరెడ్డి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తిరిగి వైకాపా టికెట్ సాధించుకున్న కాటసానిని స్వయంకృతాపరాధాలు వెన్నాడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆయన విజయం అంత సులభమైందేమీ కాదన్న పరిస్థితి ఉంది. గత ఎన్నికల్లో గెలిపించిన వారంతా ఈ ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డికి దూరమైనట్లే కనిపిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత కూడా కాటసానికి శాపంగా పరిణమించ బోతోందంటున్నారు. నియోజకవర్గంలో బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోయిలకుంట్ల మండలాలుండగా కీలకమైన మండలాల్లో ముఖ్యమైన నేతలు ఈ ఎన్నికల్లో ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా తెదేపా అభ్యర్థిగా బరిలో ఉన్న బిసి జనార్ధన్‌రెడ్డి గట్టిపోటీ ఇస్తున్నారు. గెలుపు తీరం వైపు ప్రయాణిస్తున్నారని ఇంటలిజెన్స్ వర్గాల నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

## డోన్‌లో బుగ్గన

# గెలుస్తారా ?



డోన్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

- హ్యాట్రిక్ విజయం కోసం బుగ్గన తహతహ
- కోట్ల రాకతో మారిన సమీకరణలు
- అలకవీడిన కె.ఇ ప్రభాకర్ ప్రభావం చూపించే అవకాశం
- పదేళ్లు పట్టించుకోలేదన్న అసంతృప్తితో బుగ్గనను వీడిన ముఖ్య నేతలు
- సులభంగా అందుకోవలసిన విజయాన్ని కష్టంగా మార్చుకున్న వైనం
- డోన్ నియోజకవర్గం పై ప్రత్యేక కథనం

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**
రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పోటీ చేస్తున్న డోన్ నియోజకవర్గంపై రాష్ట్రప్రజల దృష్టి కేంద్రీకృతమై ఉంది. రాష్ట్ర మంత్రివర్గంలో నెంబర్ టు మంత్రిగా ఆయన గుర్తింపు పొందడమే దీనికి కారణమైందనడంలో ఎలాంటి సందేహం లేదు. 2014, 2019 ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ దిశగా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థిగా కేంద్ర రైల్వేశాఖ మాజీ సహాయ మంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డిని ప్రకటించేంత వరకు ఆయన గెలుపు నల్లేరుపై నడకే అనుకున్నారు.డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లేందుకు వందల కోట్ల రూపాయలు వ్యయం చేసినట్లు బుగ్గన చేసుకున్న ప్రచారం ఆయనకు ఇక నియోజకవర్గంలో ఎదు రేలేదన్న సంకేతాలిచ్చింది. పోటీ ఎవరైనా అది నామమా త్రమేనని, బుగ్గన ఇంట్లో కూర్చున్నా భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్న వాతావరణమూ ఉండింది. కోట్ల రంగ ప్రవేశం చేశాక పరిస్థితుల్లో మార్పు వచ్చిందని రాజకీయ వర్గాలంటున్నాయి. కోట్ల, కెఇలకు కంచుకోట లాంటి ఈ నియోజకవర్గానికి దశాబ్దం క్రితం ఈ రెండు కుటుంబాలు దూరమవడంతో బుగ్గన పంచన చేరిన వారిలో సింహభాగం తిరిగి సొంత గూటికి చేరిపోయా యి. ఒకరిద్దరు మినహా మిగిలిన నేతలంతా కోట్ల గూట్లోకి చేరిపోయారు. టికెట్ దక్కలేదన్న అసంతృప్తితో తెదేపాను వీడబోతున్నానన్న సంకేతాలిచ్చిన మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ బుజ్జగించడంలో పార్టీ అధిష్టానం తీసుకున్న చొరవ కూడా బుగ్గనకు కొంత ఇబ్బందిని కలిగించేదిగానే కనిపిస్తోంది. కెఇ ప్రభాకర్ డోన్‌లో మకాం వేసి కోట్లకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ ఆయనకు బలమైన వర్గం ఉంది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే ప్రభుత్వం మీద కనిపిస్తోన్న వ్యతిరేకత అధికార వైకాపాను భయపెడు తోంది. ఇవి బుగ్గన రాజేంద్రనాథ్ విజయానికి బ్రేకులు వేస్తాయేమోనన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. డోన్ నియోజకవర్గ రాజకీయాలను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తున్న రాజకీయ నిపుణులు అక్కడ బుగ్గన విజయం అంత సులభమైంది కాదని చెబుతున్నారు. వార్త 2లో

## భారీ ఈదురు గాలులతో

# వందల ఎకరాల్లో పంట నష్టం

- భారీగా నష్టపోయిన అరటి,బొప్పాయి రైతులు



మహానంది మండలంలో నేలవాలిన అరటి తోటలు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలో ఈదురు గాలులకు భారీగా అరటి, బొప్పాయి పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. మంగళవారం సాయంత్రం నుండి బుధవారం తెల్లవారు జామువరకు వీచిన భారీ ఈదురు గాలులకు, భారీ వర్షానికి అరటి పంట పూర్తిగా నేలమట్టం అయింది. ఉధ్యానవన శాఖ వ్యవసాయ అధికారి ప్రాథమిక అంచనాల మేరకు మండల పరిధిలో దాదాపు 750 మిగతా 2లో

# పోస్టల్ బ్యాలెట్ @ 84.16 శాతం

- నేడు పోస్టల్ బ్యాలెట్‌కు చివరి రోజు
- మరో రోజు గడువు పెంచిన ఎన్నికల సంఘం

2లో




పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న దృశ్యం

## 40 మంది పింఛన్‌దారుల

# సొమ్ము స్వాహా..?

- నేటికీ పింఛన్‌దారులకు అందని నగదు
- కౌతాళం సచివాలయం-2 వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్వాకం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు

2లో

## వీరశైవులకు అండగా

# తెలుగుదేశం..టీజీ.భరత్

7లో

## రాష్ట్రంలో చరిత్ర

# సృష్టించనున్న జగన్- ఎమ్మెల్యే శిల్పా

2లో

సూర్య గురువారం | 09 మే 2024

# కాటసానికి కలిసొచ్చేనా?

(మొదటి పేజి తరువాయి)

చల్లా శ్రీలక్ష్మి అవుకు రాజకీయాల్లో పావులు కదిపేందుకు ప్రయత్నించారు. ఆమె తీరును భగీరథరెడ్డి మరో సోదరుడు చల్లా విఘ్నేశ్వరరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో శ్రీలక్ష్మి ఒక వైపుంటే చల్లా కుటుంబం అంతా మరోవైపు నిలిచింది. ఈ వ్యవహారం కాటసానికి అవుకు మండలంలో శాపంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. అలాగే నియోజకవర్గానికి దూరమైనా తన కంటూ ఒక వర్గం ఉన్న బిజ్జం పార్థసారధిరెడ్డి కూడా ఈ ఎన్నికల్లో కాటసానికి అనుకూలంగా లేరన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బిజ్జం ముఖ్యమైన అనుచరులు బిసి జనార్ధన్‌రెడ్డికి మద్ధతు ప్రకటించి తెదేపాలో చేరారు. ఇక, కాటసాని రామిరెడ్డి సోదరుడు కాటసాని చంద్రశేఖరరెడ్డి వైసీపీని వీడి తెదేపాలో చేరారు. గడచిన ఎన్నికల్లో రామిరెడ్డి వెంట అడుగులు వేసిన చంద్రశేఖరరెడ్డి ఈసారి కాడి దించేసారు. ఈయన స్వగ్రామం అవుకు మండలం గుండ్లసింగవరం కాగా, ప్రస్తుతం బనగానపల్లెలో నివాసం ఉంటున్నారు. ఇవన్నీ అవుకు మండలంలో కాటసాని విజయానికి బ్రేకులు వేసేట్లుగా కనిపిస్తోంది.

కొలిమిగుండ్ల మండలంలోనూ కాటసానికి ఎదురుగాలి వీస్తున్నట్లు తెలుస్తోంది. జడ్పీ చైర్మన్‌గా ప్రాతినిధ్యం వహిస్తోన్న ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రజలకు అందుబాటులో లేకపోవడం దీనికి ఒక కారణంగా కనిపిస్తోంది. పాపిరెడ్డి తండ్రి ఎర్రబోతుల వెంకటరెడ్డి గత ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డి గెలుపు కోసం కృషి చేశారు. ఆ తర్వాత ఆయన మరణించడంతో ఆయన వారసునిగా జడ్పీ చైర్మన్‌గా చైర్ ఎక్కే అవకాశం పాపిరెడ్డికి దక్కింది. అయితే, తండ్రిలాగా ప్రజలతో మమేకమవలేకపోవడంతో ఆయనపై ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తోంది. ఇక, పాపిరెడ్డి సోదరుడు ఎర్రబోతుల ఉదయభాస్కరరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండడం వైసీపీకి శాపంగా మారబోతున్నట్లు తెలుస్తోంది. కోవెలకుంట్ల మండలంలో అనూహ్యంగా బిసి జనార్ధన్‌రెడ్డికి అనుకూల వాతావరణం నెలకొంది. అధికార వైకాపాపై అసంతృప్తి పెరిగింది. దీంతో స్వచ్ఛందంగా ప్రజలు బిసిజెఆర్‌కు అనుకూలంగా మారారన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. 2019 ఎన్నికల్లో కాటసానికి భారీ మెజారిటీ కట్టబెట్టిన గుళ్ళదుర్తి, కలుగొట్ల లాంటి కీలమైన గ్రామాల్లో అనూహ్యంగా తెదేపా పుంజుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో తెదేపా బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. సంజామల మండలంలో కీలకనేత అయిన పెండేకంటి కిరణ్ వైసీపీని వీడి తెదేపాలో చేరడం వైకాపాకు కష్టాలు తెచ్చిపెట్టినట్లు కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో తెదేపాలో ఉన్న కిరణ్ ఆ తర్వాత వైసీపీలో చేరారు. ఆ తర్వాత ఆయన వైసీపీని వీడి తెదేపాలో చేరారు. బనగానపల్లె మండలంలో కీలకమైన మండల కేంద్రంలో కాటసానికి వ్యతిరేక గాలులు వీస్తున్నాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే ఆయన ఏటికి ఎదురీదుతున్నట్లేనన్నది ఖాయంగా కనిపిస్తోంది. అంతే కాకుండా కాటసాని భూ ఆగ్రమణలు, దౌర్జన్యాలకు అంతే లేకుండా పోయిందంటూ తెదేపా చేసిన విస్తృత ప్రచారం కాటసానిపై నియోజకవర్గంలో వ్యతిరేకతను పెంచిందంటున్నారు. మరి ఈ ఎన్నికల్లో తిరిగి కాటసాని రామిరెడ్డి గెలుస్తారా? రాజకీయ వర్గాలు ఊహిస్తున్నట్లుగా బిసి జనార్ధన్‌రెడ్డి విజయపతాకాన్ని ఎగురవేస్తారా? చూడాలి.

# డోన్‌లో బుగ్గన గెలుస్తారా?

(మొదటి పేజి తరువాయి)

డోన్ నియోజకవర్గంలో కొత్తగా పర్యటించేవారెవరైనా ఇక్కడ చాలా అభివృద్ధి జరుగుతుందన్న అభిప్రాయానికి రావడం ఖచ్చితం. కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆ అభివృద్ధి ఫలాలు అందుకోవడం ప్రజలకు అసాధ్యంగా మారింది. డోన్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని పట్టణానికి దూరంగా కట్టారు. ఇంత వరకు పట్టణంలో సేవలందించిన ఆసుపత్రికి తలుపులు వేసేసారు. ఇది ప్రజలకు తీవ్ర కష్టాన్ని తెచ్చిపెట్టింది. సాధారణ వైద్య సేవలకు సైతం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి రావడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలాగే, పట్టణం నడిబొడున్న ఉన్న మార్కెట్‌ను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు. భూగర్భంలోనూ నిర్మాణాలు జరిగాయి. కూరగాయలు తదితర వాటిని భూగర్భంలో కొనుగోలు చేసి వాటిని పై అంతస్తులకు భుజాలపై ఎత్తుకెళ్లాల్సిన పరిస్థితి కల్పించారు. దీనివల్ల అమ్మకందారులతో పాటు కొనుగోలుదారులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. అభివృద్ధి వెనుక ఉన్న కష్టాలకు ఇవి ఉదాహరణలు మాత్రమే. ఇవన్నీ బుగ్గనపై కొంత అనుకూలతతో పాటు వ్యతిరేకతను కూడా మూటగట్టుకునేలా చేశాయి.

మరోవైపు ఆయన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరన్న అభియోగం ఆయనపై మొదటి నుండి ఉంది. వైసీపీ నేతలకు కూడా ఆయన దొరకరన్నది నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ చెప్పుకునే మాట. తెదేపా అభ్యర్థిగా కోట్ల రంగ ప్రవేశం చేసిన తర్వాత నేతల్లోని అసంతృప్తి బయటపడిందంటారు. డోన్‌లో కంటే ఢిల్లీలోనే ఆయన ఎక్కువగా ఉంటారన్న ప్రచారమూ ఆయనకు కొంత ఇబ్బంది తెచ్చిపెడుతోంది. సొంత మండలం బేతంచర్లలోనూ బుగ్గనపై వ్యతిరేకత ఉందన్న వార్తలు వస్తున్నాయి. మునిసిపల్ ఎన్నికల్లో బుగ్గన నివాసం ఉండే వార్డులోనే వైకాపా అభ్యర్థి ఓడిపోవడం దీనికి ఉదాహరణగా చూపిస్తున్నారు. బేతంచర్ల మునిసిపల్ ఓటర్లు వైకాపాకు చేదు అనుభవాన్ని మిగిల్చారు. చావు తప్పి కన్ను లొట్టపోయిన చందాన బేతంచర్ల మునిసిపాలిటీని కైవసం చేసుకున్నా అక్కడి ప్రజల అసంతృప్తి అప్పట్లోనే బయటపడింది. వీటిని గుర్తించడంలో బుగ్గన విఫలమయ్యారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. వాస్తవ పరిస్థితులు ఇప్పుడిప్పుడే బుగ్గనకు అర్థమవుతున్నాయని ఆయన వర్గం అంటోంది. మరి నియోజక వర్గ ప్రజలేమంటారో చూడాలి.

## వైసీపీ మాజీ సర్పంచ్ బూత్ కన్వీనర్ టీడీపీలో చేరిక



పార్టీలో చేరిన కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం ఆల్వకొండ గ్రామానికి చెందిన చిన్నబాబు ఆధ్వర్యంలో వైకాపా మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి మరియు బూత్ కన్వీనర్ అబ్దుల్ రహీం నర్సయ్య, రామయ్యలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని ఆయన సూచించారు.

# భారీ ఈదురు గాలులతో వందల ఎకరాల్లో పంట నష్టం

(మొదటి పేజి తరువాయి)

ఎకరాలకు పైగా అరటి పంటలో, పదుల ఎకరాలలో బొప్పాయి పంట నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. తమ సిబ్బందితో మండలంలోని తిమ్మాపురం, బుక్కాపురం, అల్లీనగరం, శ్రీనగరం, గాజులపల్లి, బసవాపురం, మహానంది గ్రామాల పరిధిలో పరిశీలన లు చేయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అరటి రైతును నష్టాల ఊబిలోకి నెట్టుతూ ప్రకృతి కన్నెర్ర చేస్తూ భారీగా అరటి పంటను నేలవాల్చిందని రైతన్నలు వాపోతున్నారు. ప్రతి ఏడాది నష్టాల ఊబిలో ఉంటూ ఈ ఏడాది కాస్త మద్ధతు ధర ఉండడంతో కోల్కుంటున్నామనులే అన్న రైతన్న ఆశలపై నీరు



నేలవాలిన విద్యుత్తు స్తంభాలు

చల్లుతూ ప్రకృతి విలయతాండవం చేసిందని రైతన్నలు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఒక్కొక్క రైతుకు దాదాపు రూ.3లక్షల నుండి రూ.10లక్షల వరకు, కౌలు రైతుకు రూ.5లక్షల నుండి రూ.20 లక్షల వరకు పంట నష్టం వాటిల్లినట్లు రైతులు పోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

**నేలవాలిన విద్యుత్తు స్తంభాలుః** మహానంది మండలంలో వీచిన ఈదురు గాలులకు భారీ నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని నందిపల్లి, మసీదుపురం, బొల్లవరం గ్రామల మధ్య దాదాపు 30 స్తంభాలు నేలవాలాయని ట్రాన్స్‌ఫార్మర్లు పడిపోయాయని విద్యుత్తు ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వాటికి మరమ్మతులు చేపడుతున్నామని అన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ @84.16శాతం



పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని గత మూడురోజులుగా పోస్టల్ బ్యాలెట్ మరియు హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, అలాగే నంద్యాల పార్లమెంటు పరిధిలోని పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా బుధవారం నాటికి 84.16శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నమోదైంది. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి మొత్తం 20,163మంది ఓటర్లు ఉండగా 19,033మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 89.07శాతం నమోదు కాగా అత్యల్పంగా ఆదోని అసెంబ్లీ నియోజకవర్గంలో 79.44 శాతం పోలింగ్ నమోదైంది. హోం ఓటింగ్‌కు సంబంధించి 85 ఏళ్లుపైబడిన వారికి,40శాతం వికలాంగత్వం ఉన్నవారికి చేపట్టిన హోం ఓటింగ్ సైతం దాదాపు 92శాతం పూర్తయినట్లు సమాచారం.

**నియోజకవర్గాల వారీగా ఓటింగ్ నమోదు ఇలా :** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో భాగంలో కర్నూలు నియోజకవర్గంలో 4,746మంది ఉండగా 3,855మంది(81.23శాతం), పత్తికొండ నియోజకవర్గంలో 2,195మంది ఉండగా 1,935మంది(88.20శాతం), కోడుమూరు నియోజకవర్గంలో2,617మందిఉండగా 2,328మంది(88.99శాతం), ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 3,002మంది ఓటర్లు ఉండగా 2,674(89.07శాతం), మంత్రాలయంలో 875మంది ఉండగా 802మంది(80.23శాతం), ఆదోనిలో 2,291మంది ఉండగా 1,820 మంది(79.44శాతం), ఆలూరులో 1,682మంది ఉండగా 1,372 (81.55శాతం), పాణ్యం నియోజకవర్గంలో 5,208మంది ఉండగా 4,346మంది(83.45శాతం) పోలింగ్ నమోదైంది. మొత్తం 8అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 22,615మంది ఓటర్లు ఉండగా 19,033మంది(84.16శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను మరోరోజు గడువు పొడిగించడంతో గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ నిర్వహించనున్నారు. దీంతో గురువారం కూడా ఫెసిలిటేషన్ కేంద్రాలు కొనసాగుతాయి.

**పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో జర్నలిస్టులకు అవకాశం:** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో ఈ ఎన్నికల్లో తొలిసారిగా ఎన్నికల విధుల్లో పాల్గొనే జర్నలిస్టులకు భారత ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని కల్పించింది. అయితే జిల్లా వ్యాప్తంగా 14మంది జర్నలిస్టులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. గత మూడురోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో జర్నలిస్టులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# 40 మంది పింఛన్‌దారుల సొమ్ము స్వాహా..?



కౌతాళంలోని సచివాలయం-2

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కంచె చేను మేస్తే అన్న చందంగా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పరిస్థితి తగలడింది. పింఛన్‌దారులకు ఇవ్వాల్సిన పింఛన్ మొత్తాన్ని వారికి ఇవ్వకుండా, తిరిగి ప్రభుత్వానికి జమ చేయకుండా సొంత ప్రయోజనాలకు వాడుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కౌతాళంలోని సచివాలయం-2లో దాదాపు 40కు పైగా పింఛన్‌దారుల డబ్బులు పంపిణీ కాలేదు. దీంతో సదరు వెల్ఫేర్ అసిస్టెంట్‌నే ఆ నగదును స్వాహా చేశాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. కౌతాళం సచివాలయం-2లో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఓ అధికారి 40 మందికి పైగా పింఛన్‌దారుల డబ్బులు విత్ డ్రా చేసుకొని ఇప్పటివరకు డబ్బు ఇవ్వకుండా కాలం గడుపుతున్నాడు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రతినెలా ఒకటి నుంచి 5వ తేదీలోపు పెన్షన్ ఇవ్వాలని, ఆ రోజుల్లోనే సైట్ పనిచేస్తుందని, 5వ తేదీ దాటిన తర్వాత పింఛన్‌దారులకు ఇవ్వని డబ్బులు తిరిగి ప్రభుత్వానికి జమ చేయడం జరుగుతుంది. కానీ ఇప్పటివరకు డబ్బు పింఛన్‌దారులకు ఇవ్వలేదు, ప్రభుత్వానికి జమ కాలేదు. ఆ పింఛన్‌దారుల పరిస్థితి ఏమిటి...? అసలే వికలాంగులు, అంగవైకల్యం, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న వారికి పింఛన్ డబ్బులు ఇవ్వకుండా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ ఆ డబ్బులను ఏమి చేశాడో తెలియని పరిస్థితి. దీంతో వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్వాకంపై పింఛన్‌దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎంపీడీఓ రఘునాథ్‌గుప్త వివరణ :** ఈ విషయంపై ఎంపీడీఓ రఘునా థ్‌గుప్తను వివరణ కోరగా... వెల్ఫేర్ అసిస్టెంట్ పింఛన్ల పంపిణీపై విచారణ చేపడతాం. వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారానే పింఛన్‌లు పంపిణీ అయ్యేలా చూస్తాం. ఒకవేళ డబ్బు ఆయన వాడుకుని ఉంటే ఆయన సొంత డబ్బు ను ఎవరైతే నష్టపోయారో వారి అందరికీ డబ్బు కట్టిస్తామని వివరణ ఇచ్చారు.



ఎంపీడీఓ రఘునాథ్‌గుప్త

## క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేది తరగతి గదులేనని, అలాంటి సమర్థవంతమైన వ్యవస్థ కేంద్రీయ విద్యాలయంలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రియదర్శిని పాల్గొన్నారు.



# వైసీపీ దాడులు పునరావృతమైతే ప్రతి దాడులు తప్పవు

**– కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరిక**



సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలో వైసీపీ నాయకులు టీడీపీ శ్రేణులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదని, ఈ దాడులపై టీడీపీ చూస్తూ ఊరుకోదని, మరోసారి దాడులు పునరావృతమైతే టీడీపీ ప్రతి దాడులకు వెనుకాడబోదని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరించారు. బుధవారం కర్నూలు ఎంపీ సంజీవకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్‌లతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఆలూరు మండలం మన్నెకుర్తి అంకనగల్లు గ్రామంలో వైసీపీకి చెందిన రౌడీషీటర్లు, కార్యకర్తలు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై గొడ్డళ్లతో పాల్పడిన దాడులను ఆయన ఖండించారు. అయితే గాయపడిన వారిని పోలీసు అధికారులు విచారించకుండా వైసీపీ గుండాలకు అండగా నిలిచారని, ఇది అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా మారిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమని, వైసీపీ వంత పాడే అధికార యంత్రాంగాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ విషయంలో తమ నాయకుడు స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. టీడీపీ శ్రేణులపై వైసీపీ గుండాల దాడులు పునరావృతమైన సహించేది లేదని, తాము కర్రలతో ప్రతి దాడులకు దిగుతామని హెచ్చరించారు. సీఎం జగన్ కర్నూలు జిల్లాకు ఏమీ చేయకుండా సిగ్గు లేకుండా ఓట్లు అడగటానికి వస్తున్నారని విమర్శించారు. జిల్లాలోని యువత ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా వలస కూలీలుగా మారినందుకు, రైతాంగం అప్పుల ఊబిలో కూరకపోయారని, ఇది చూడటానికే సీఎం వస్తున్నారా అని ప్రశ్నించారు. ఎంపీ సంజీవకుమార్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసీపీ నాయకులు తమ అరాచకాలకు బలహీన వర్గాలకు చెందిన యువతను ముందు పెట్టి కేసుల్లో ఇరిక్కించి పావులుగా వాడుకుంటున్నారని, ఈ విషయాలను వారు గుర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, జగన్‌మోహన్‌రెడ్డి చివరి పర్యటన ఇది అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నంద్యాల నాగేంద్ర, కేఈ జగదీష్, హనుమంతురావుచౌదరి, మహిళా నాయకురాలు సంజీవలక్ష్మి పాల్గొన్నారు.

# సిఏఏ, ఎన్‌ఆర్‌సిని అమలు చేయమని స్పష్టం చేసిన జగన్

**– టీడీపీని వీడిన మైనార్టీ నేత**



శిల్పా సమక్షంలో పార్టీలో చేరిన ముల్లా ఖాజా

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ముస్లిం మైనార్టీలకు విఘాతం కలిగించే సిఏఏ ఎన్‌ఆర్‌సిలను రాష్ట్రంలో అమలు చేయమని జగన్ స్పష్టం చేశారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లా ఖాజా టీడీపీని వీడి వైసీపీలో చేరారు. గన్నీ కరీమ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డిలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీలో ముస్లింలకు పూర్తి భద్రత, స్వేచ్ఛ ఉంటుందన్నారు. బీజేపీ పొత్తులో ఉన్న టీడీపీ వైఖరితో మైనార్టీల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు. వైసీపీ విజయానికి మైనార్టీలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నీ కరీమ్, సోహెల్ రాణా, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# చెన్నంపల్లిలో వజ్రం లభ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండలం జొన్నగిరి పోలీసుస్టేషన్‌లో పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో బుధవారం ఒక మహిళకు వజ్రం లభ్యమైంది. బుధవారం వర్షం కురవడంతో మహిళ తమ పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండగా ఆ మహిళకు వజ్రం దొరికింది. దీంతో ఆ వజ్రాన్ని ఒక వ్యాపారి రూ. 4లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం వర్షం రావడంతో అప్పుడే వజ్రాలు వెతకడం ప్రారంభించారు.

# ఎన్నికల వేళ టీడీపీకి భారీ షాక్



వైసీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల వేళ కల్లూరు మండలంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి ముఖ్య అనుచరుడు జగదీశ్వర్‌రెడ్డి, రఘు, గోపినాథ్‌రెడ్డిలతోపాటు 130టీడీపీ కుటుంబాలు వైసీపీ నాయకులు వై. శివారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. కాటసాని వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు.

# హైస్పాట్

## పట్టపగలే యువకుడిపై హత్యాయత్నం

**తాగిన మైకంలో హల్‌చల్ చేసిన యువకులు –చోద్యం చూసినస్థానికులు**



యువకుడి గొంతుపై కాలితో తొక్కుతున్న దృశ్యం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో పట్టపగలే దారుణం చోటుచేసుకుంది. యువకుడిపై తాగిన మైకంలో మరో ఇద్దరు యువకులు బీరు సీసాలతో గాయపరిచి, గొంతుపై కాలితో తొక్కుతూ హల్‌చల్ సృష్టించారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో సంఘటన చోటు చేసుకుంది. గుడిపాటిగడ్డకు చెందిన బాబాఫకృద్దీన్ అనే యువకుడు గౌండా పనిచేసుకుని భోజనానికి ఇంటికి వెళ్తుండగా అప్పటికే ప్రతాప్ టాకీస్ ప్రాంతంలో తాగి గొడవ చేస్తున్న ఇద్దరు యువకులను బాబాఫకృద్దీన్ అడ్డుకున్నాడు. దీంతో ఒక్కసారిగా రెచ్చిపోయిన యువకులు అతనిపై బీరుసీసాలతో దాడిచేశారు. స్పృహకోల్పోయి పడివున్న బాబాఫకృద్దీన్ గొంతుపై కాలితో పదేపదే తొక్కుతూ పైశాచికంగా ప్రవర్తించారు. చుట్టూ గుమికూడిన స్థానికులు సంఘటనను ఫోన్లతో చిత్రీకరిస్తున్నారే గాని ఎవరూ దాడిని ఆపడానికి ప్రయత్నించకపోవడం విచారకరం. సుమారు పదినిమిషాల పాటు ఈసంఘటన ఆ ప్రాంతంలో జరుగుతున్నా పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకోలేక పోవడం చూస్తుంటే శాంతిభద్రతలు పట్టణంలో ఏ మేరకు ఉన్నాయోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. తీవ్రంగా గాయపడిన బాబాఫకృద్దీన్‌ను స్థానికులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నంద్యాల వైద్యులు కర్నూలుకు తరలించారు. గతనెలలో త్రీటౌన్ పరిధిలో మేడపై పడుకుని ఉన్న యువకుడిని దారుణంగా కత్తితో గొంతుకోసి చంపిన సంఘటన చోటుచేసుకుంది. ఆ సంఘటన మరువక ముందే పట్టపగలే పట్టణంలో ఇలాంటి దారుణ సంఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరం.

# కూటమి ఓటమి ఖాయం

**– భరించలేకే మహిళలపై దాడులు**



మాట్లాడుతున్న శశికళారెడ్డి

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి పార్టీలు బీజేపి, జనసేన, టీడీపీలకు ఓటమి భయం పట్టుకుందని వైసీపీ మహిళా ఉపాధ్యక్షురాలు డాక్టర్ శశికళారెడ్డి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఓటమి భయం పట్టుకుందని భరించలేక మహిళా నాయకురాల్లపై దాడులు చేపిస్తున్నారని అన్నారు. గోపాలపురంలో వైసీపీ మహిళా అభ్యర్థి స్థానిక నేతపై దాడి, విజయవాడలో వైసీపీ మహిళా కార్యకర్తలపై బోండా ఉమ వర్గీయులు దాడులు చేయడం చంద్రబాబు నాయుడు వికృత చేష్టలకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని మహిళలు పెద్ద ఎత్తున వైసీపీ పార్టీకి మద్దతు ఉన్నారనే అక్కసుతోనే ప్రతి పక్ష పార్టీలు దాడులకు దిగుతున్నారని, మళ్లీ సంక్షేమ ప్రభుత్వమే వస్తుందని మహిళలు మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.

# ఏర్పాట్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ బుధవారం నగరశివారులోని రాయలసీమ యూనివర్సిటీలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎం రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. ఆర్‌వో వెంట ఇంజ నీరింగ్, ఆర్‌అండ్‌బీ, డ్వామా, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

**హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్‌లో**

# అరుదైన ఆపరేషన్

- ఓ మహిళకు లంబార్ కెనాల్ స్టేనోసిస్ ఆపరేషన్ విజయవంతం
- వివరాలు వెల్లడించిన యశోద హాస్పిటల్ చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ వై.బాలరాజశేఖర్‌చంద్ర




**కల్లూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి కర్నూలు జిల్లా కోవెలకుంట్ల గ్రామానికి చెందిన చల్లా వెంకట శాంతమ్మ గత రెండు సంవత్సరాలుగా నడుము నొప్పి వెన్నుపూస నొప్పితో బాధపడుతూ ఉన్నది. ఆమె కర్నూలు నంద్యాల ప్రాంతంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులలోని వైద్యులకు చూపించినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో కర్నూలు నగరంలోని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ మెడికల్ సెంటర్ మేనేజర్ హరికిరణ్ ను కలిశారు. ఈ సెంటర్ కు వైద్య సేవలు అందించేందుకు ప్రతి నెల రెండవ బుధవారం వచ్చే సీనియర్ కన్సల్టెంట్ న్యూరో అండ్ స్పైన్ సర్జన్ డాక్టర్ వై బాల రాజశేఖర్ చంద్ర కు చూపించారు. చల్ల వెంకట శాంతమ్మకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ నందు లంబార్ కెనాల్ స్టేనోసిస్ చికిత్స అవసరమని తెలిపారు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వెన్నునొప్పి చికిత్స కొరకు ఆసుపత్రిలో చేర్పించారు. ఎమ్మారై వెన్నెముకతో సహా తగు అసెస్మెంట్ చేయించుకున్న తర్వాత ఆమెకు ఎల్ ఫోర్ ఎల్ ఫైవ్ మరియు ఎల్ ఫైవ్ ఎస్ వన్ లంబార్ కెనాల్ టెనోసిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది తప్పనిసరిగా ఆపరేషన్ అవసరమని వారికి తెలిపారు. పేషెంట్ తో పాటు కుటుంబ సభ్యులు ఆపరేషన్ కి అంగీకరించడంతో ఏప్రిల్ 13వ తేదీన ఎల్ ఫోర్, ఎల్ ఫైవ్, లామినెక్టమి మరియు 14 15 డిసెక్టమీ, ఎల్ ఫోర్ ఎల్ ఫైవ్ ఫిక్షేషన్ తో కూడిన చికిత్స విజయవంతం చేశారు. సర్జరీ అనంతరం ఆమెకు వైద్య చికిత్సను ప్రణాళిక బద్ధంగా అందించారు. ఆరోగ్యం కుదుటపడిన నాలుగు రోజుల్లో చల్ల వెంకట శాంతమును వైద్యులు డిశ్చార్జ్ చేశారు. అనంతరం ఫాలోఅప్ వైద్యం కోసం బుధవారం కర్నూల్ నగరానికి వచ్చిన చల్లా వెంకట శాంతమ్మ తో కలిసి డాక్టర్ వై బాల రాజశేఖర్ చంద్ర విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెన్ను నొప్పి నడుము నొప్పి స్పైనల్ కార్డ్ ఆపరేషన్లు చేయించుకోవాలంటే భయాందోళనలు అవసరం లేదని డాక్టర్ బాల రాజశేఖర్ చంద్ర తెలిపారు యశోద హాస్పిటల్స్ లో అత్యాధునికమైన యంత్రాలు వైద్య పరికరాలు ఉన్నాయని ఎంతో ఇష్టమైన ఆపరేషన్లను నిర్వహించి విజయవంతం చేస్తున్నామని వివరించారు అది తక్కువ ఖర్చుతో యశోద హాస్పిటల్ లో ఆపరేషన్ నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు చల్లా వెంకట శాంతమ్మ మాట్లాడుతూ గత రెండేళ్లుగా నడుము నొప్పితో బాధపడుతున్న తనకు ఈ ఆపరేషన్ ద్వారా మామూలు మనిషిగా నడుస్తున్నానని అన్ని రకాల పనులు చేసుకుంటున్నారని ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని తెలిపారు టీచర్ కొండారెడ్డి మాట్లాడుతూ వెన్నుపూస నొప్పితో బాధపడుతున్న వారు ఆపరేషన్ చేయించుకుంటే మంచాన పడతారని కొందరు చెప్పేవారని అయితే ఈ ఆపరేషన్ చేయించడం వల్ల పూర్తి ఆరోగ్యంతో కోరుకున్నామని తెలిపారు హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో ఆపరేషన్ జరిగిన కర్నూలు నగరంలో ఫాలోఅప్ వైద్యం అందిస్తున్నాడంతో కొంత ఉపశమనం కలుగుతుందని కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ మెడికల్ సెంటర్ మేనేజర్ హరికిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 09 మే 2024

### పథకాలు ఆపగలరు కాని

# వైసీపీ విజయాన్ని ఆపలేరు : విరుపాక్షి

### జగనన్న ఒక ప్రభంజనం.. సంక్షేమం అంటేనే వైసిపి ప్రభుత్వం



మాట్లాడుతున్న వైకుంఠం మల్లికార్జున



విరుపాక్షి ఇతర నాయకులను గజమాలతో సత్కరిస్తున్న వైసిపి అభిమానులు

**ఆలూరు,హోలహర్వి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో టీడీపీ నాయకులు ఎన్ని కుట్రలు పన్ని ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదులు చేసినా పథకాలు అపగలరు గాని వైసీపీ ప్రభంజనాన్ని గెలుపును ఎవ్వరూ ఆపలేరని ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. బుధవారం అస్పరి, హోలహర్వి మండలాలలో వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం వైసీపీ నాయకులు వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, శశికళ, జనార్దన్‌నాయుడులతో కలిసి కామినే హల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందకుండా చంద్రబాబు కుట్రలు చేశాడని మండిపడ్డారు. జగనన్న ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు ఢిల్లీలో వాళ్లతో కలిశాడని బటన్లను నొక్కిన సొమ్ము పేదలకు అందకుండా అడ్డుకట్ట వేశారని అన్నారు. ధ్వజమెత్తారు. పథకాలు ఆపగలరు కానీ మా విజయాన్ని ఆపలేరని 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా మన్నారు.అక్క చెల్లెమ్మలకు నేరుగా రెండు లక్షల 70 వేల కోట్లు అందించామని రెండు లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. మేనిఫెస్టోని 99% హామీలను నెరవేర్చామని నాడు నేడు ద్వారా ప్రభుత్వ స్కూలు రూపురేకులు మార్చామన్నారు. ఎవరి వల్ల మీ కుటుంబానికి మంచి జరిగిందో ఆలోచించి మీరు వేసే ఓటుతో ఢిల్లీ పీఠం కదలాలన్నారు.అనంతరం వైకుంఠం మల్లికార్జున మాట్లాడుతూ వైఎస్ జగన్ తాను నిర్వహించిన సర్వేలో జయరాం కు అనుకూలంగా రాకపోవడంతో ఎంపీ సీటు ఇస్తామని విరుపాక్షికి ఎమ్మెల్యే సీటు ఇస్తామని చెప్పారని కానీ చంద్రబాబు తమకు చివరి వరకు టికెట్ ఇస్తామని ఆశ చూపి నాడు టీడీపీ కి చిల్లు పెట్టిన నాయకుడికి ఇచ్చారన్నారు.ఇప్పుడు ఇద్దరూ ఏకమై విరుపాక్షి పై పోటీకి దిగారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు హోర్దగేరి శీనప్ప, వెంకటేష్ రాముడు,రాఘవేంద్ర రెడ్డి,హనుమంతు రెడ్డి,రమేష్ లు పాల్గొన్నారు.

## కర్నూలు జీజీహెచ్‌లో అరుదైన శస్త్రచికిత్స



శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యబృందం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జనరల్ సర్జరీ విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా మానవపాడు మండలం అమరవాయి గ్రామానికి చెందిన మాలిక్‌బాష అనే యువకుడికి ప్రమాదంలో కుడితొడి వైపు నుంచి చెట్టుకొమ్మ చొచ్చుకపోయింది. దీంతో బాధితుడిని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ విభాగంలో ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం ఎమర్జెన్సీ థియేటర్‌లో డాక్టక్ చక్రవర్తి నేతృత్వంలోని వైద్య బృందం డాక్టర్లు విజయశంకర్, భాస్కర్‌రెడ్డి, అనూష, జగన్‌మోహన్‌రెడ్డిలు మూడున్నర గంటలపాటు శ్రమించి శస్త్రచికిత్స నిర్వహించారు. కాలు తీసివేయకుండా యువకుడి ప్రాణాలు కాపాడిన వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ అభినందించారు. ఆసుపత్రికి ఎవరూ వచ్చినా అందరికీ మెరుగైన వైద్యం అందించాలని హెచ్‌వోడీలను ఆదేశించారు.

## నందవరాన్ని నందనవనం చెయ్యడం అమ్మ లక్ష్యం



**నందవరం మేజర్ న్యూస్ :** నందవరం మండలాన్ని నందనవనంగా మార్చడమే అమ్మ బుట్ట రేణుక ప్రధాన లక్ష్యమని బుట్టా రేణుకమ్మ కుమారుడు ప్రతుల్. కోడలు సాహితి లు పేర్కొన్నారు. బుధవారం నందవరంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బివై. రామయ్య అభ్యర్థిత్వాలను బలపరుస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు బుట్టా ప్రతుల్, బుట్టా సాహితీ ఇంటింటా గడప గడపకు తిరిగి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జగన్ గారు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథ కాలను వివరచడం జరిగింది.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఆఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ ప్రచారంలో వైసీపీ పార్టీ ముఖ్య నేతలు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

## జగనన్నతోనే సాధ్యం

### – జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం
### – వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కంగాటి శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అజెండా అని పత్తికొండ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మండలంలోని రాతన, రాంపురం, ఉప్పర్లపల్లి, ఎర్రగుడి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, ఆర్‌విమోహన్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, జిట్టా నగేష్‌యదవ్, చాంద్‌బాష, పులికొండనాయక్, నారాయణనాయక్, రామాంజనేయులు, భీమానాయక్, రాంపురం వెంకటేష్, గంగాధర్, గోవిందరాజులు, ఓబులేసు కంగాటి శ్రీదేవమ్మకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి గెలిపించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనకు ప్రజలు మద్ధతు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు టిఎండిహుసేన్, పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, తుగ్గలి శ్రీనివాసరెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, శభాష్‌పురం హనుమంతు, నాగ భూషణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ రంగారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దింపండి : బీసీ



ప్రజాగళం సభలో బీసీ జనార్థన్‌రెడ్డి

**అవుకు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్థన్ రెడ్డి పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయడం ద్వార తెలుగుదేశం పార్టీని బలపర్చి అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. ఆయన బుధవారం అవుకు మండలంలోని కోణాపురం, మెట్టుపల్లె, అవుకు పట్టణంలో ప్రజాగళం యాత్రలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో ఆయనకు ప్రజలు తండోపతండాలుగా వచ్చి బ్రహ్మారథం పట్టారు. మండల కేంద్రమైన అవుకులో ఆయన గ్రామంలో ఊరేగింపుగా వచ్చి గ్రామం నడిబొడ్డులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ ద్వార పలు సంక్షేమ పథకాల కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించుకుందని ప్రజలందరూ దీనిని గుర్తించి తెలుగుదేశానికి మద్దతుగా నిలవాలని కోరారు. వృద్ధాప్య ఫించన్ 4వేలకు పెంచడం జరిగిందని అలాగే శ్రీశక్తి పథకం ద్వార మహిళలకు ఆర్థికపరంగాను అన్ని రంగాల్లోనూ చేయూతనివ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని మాఫియాలను తరిమికొట్టడం జరుగుతుందని అన్నారు. కొలిమిగుండ్ల మండలం రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ భూములు కోల్పోయిన రైతాంగానికి తగు న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఐ.వి పక్కీరారెడ్డి, మోట్ల రామిరెడ్డి, మండల పరమేశ్వర రెడ్డి తదితరులు వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయనకు మద్దతుగా జేజేలు పలికారు.

### రైతులకు సాగునీరు అందించకుండా

## దగా చేసిన వైకాపా ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** రైతులకు సాగు నీరు అందించకుండా వైకాపా ప్రభుత్వం దగా చేసిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంజామల మండలంలోని ముదిగేడు , ఆల్వకొండ గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందన్నారు. ముదిగేడు గ్రామంలో వైసీపీ నాయకులు పొలాలకు గ్రావెల్ వేస్తామని వేయించలేదని పైపులైన్ వేసి నీటి సమస్య తీరుస్తామని చెప్పినా ఇప్పటి వరకు పూర్తి కాలేదన్నారు. ఆల్వకొండ గ్రామంలో కొండను తవ్వేసి అమ్ముకున్నారన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి, సంక్షేమం రెండూ సాధ్యమవుతాయని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బీసీ జనార్థన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని తెలిపారు.

### నాన్నను గెలిపించండి...

## మీ అందరికీ అండగా ఉంటాం

### – వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి



రైతు సంఘం నాయకులతో మాట్లాడుతున్న వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు నమ్మకంతో ఓటేసి మరోసారి మా నాన్న, శ్రీశైలం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించాలని, నియోజకవర్గ ప్రజల సంక్షేమాభివృద్దే ధ్యేయంగా పనిచేసి మీ రుణం తీర్చుకొని మీకు అండగా ఉంటామని వైసిపి యువ నాయకులు, శిల్పా తనయుడు శిల్పాకార్తీక్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రైతు సేవా సంఘం కార్యాలయంలో రైతు నాయకులను, రైతులను, విశ్రాంత ఉద్యోగులను మర్యాద పూర్వకంగా కలిసి నాన్న గెలుపుకు సహకరించాలని కోకారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టాలను చూసి చలించిపోయారని, కళ్లెదుటే వేసిన పంటలు సాగునీరులేక ఎండిపోతుంటే దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు సొంత నిధులు వెచ్చించి సాగునీరందించిన ఘనత శిల్పాదే అని అన్నారు. రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో రైతుల చిరకాల వాంచ అయిన సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు అంకిత చేసిన ఘనత శిల్పాదే అని అన్నారు. రైతులంతా మరోసారి మీ రైతు బాంధవుడిని గెలిపించాలని , శిల్పా గెలుపుతోనే రైతుల అభివృద్ధి సాధ్యమన్నారు. విశ్రాంత ఉద్యోగులను అన్ని విధాలుగా అదుకొని అండగా నిలుస్తామని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి జరగాలంటే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డికి, ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డికి ఓటువేసి వేయించి గెలిపించాలని కోకారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బైరాపురం మహబూబ్ బాష, రైతులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగులతో మాట్లాడుతున్న వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి



# సంక్షేమానికి ఓటు వేయండి

- చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మవద్దు
- వైసీపీ ప్రభుత్వంలోనే గ్రామాలలో అభివృద్ధి
- సంక్షేమ పథకాలు వైయస్ జగన్‌కే సాధ్యం
- ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం, మోసం చేయడం బాబుకు అలవాటే
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పారదర్శకంగా సంక్షేమం అందాలంటే ఫ్యాన్ గుర్తు పైనే ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లొద్దిపల్లె మీదివేముల గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారుతారని ఆరోపించారు 2014 ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన కలిసి పోటీ చేశారన్నారు అప్పట్లో చంద్రబాబు 600 పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తర్వాత వాటిలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు, ఏకంగా ఎన్నికల మేనిఫెస్టోను టిడిపి వెబ్సైట్లోనే కనపడకుండా చేశారని దీన్ని ప్రజలంతా గమనించాలన్నారు. 2014లో డ్వాక్రా రైతు రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశారని మళ్లీ అదే తరహాలో ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ మోసం చేసేందుకు చూస్తున్నారని తెలిపారు. మల్లికార్జున రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గానికి త్రాగునీరు సాగునీరు అందిస్తామని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చాక కరోనా టైంలో కూడా ఒక్క సంక్షేమ పథకం ఆగకుండా ఇంటి ఇంటికి చేర్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని 2019లో మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం 99 శాతం హామీలను



నెరవేర్చిన సీఎం వైయస్ జగన్మోహన్ అని చంద్రబాబు నాయుడు ఎటువంటి ఆధారాలు లేకుండా టిడిపి నాయకుల మాటలు నమ్మి ఆరోపణలు చేయడం సమంజసం కాదని నిరూపిస్తే చంద్రబాబు నాయుడు మనవడు పేరు మీదనే రాసిస్తామని అన్నారు. రైతులతో పర్సంటేజీతీసుకోవద్దని చెప్పినందుకే కొందరూ పార్టీ మారి విమర్శలు చేస్తున్నారని వీటన్నింటినీ ప్రజలు గమనించాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న చిన్న సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు తెలియజేశారు. మీకు మంచి చేసి ఉంటేనే ఓటు వెయ్యండని అడుగుతున్న ఏకైక దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అందుబాటులో ఉంటూ మీకు మంచి చేసే నాయకున్ని గుర్తించి మే 13న జరిగే ఎన్నికల్లో పాణ్యం ఎమ్మెల్యేగా నన్ను నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా పోచ బ్రహ్మానంద రెడ్డిని ఈ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ ఎంపీపీ తిప్పన్న సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ లోటర్ భాష, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి వైస్ ఎంపీపీ పద్మనాభరెడ్డి సర్పంచ్ జి పుష్పావతమ్మ ఎంపీటీసీ సభ్యురాలు నాగ శిరీష, ఉప సర్పంచ్ కిరణ్ లొద్ది పల్లె వైసీపీ నాయకులు,ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వరరెడ్డి, నాగేంద్రరెడ్డి,వీరభద్రారెడ్డి,బి హనుమన్న బి,వెంకట రాముదు,జీ వెంకటేశ్వర్లు, జి వెంకటస్వామి, ఎర్ర మద్దిలేటి ,సన్యాసి మద్దిలేటి, ప్రసాద్, బొగ్గుల రమేష్ మీది వేముల సర్పంచ్ రజితమ్మ వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి, కే సంజీవరెడ్డి రమేష్ నాయుడు జి క్రిష్ణయ్య, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ఆయా గ్రామాలలోని పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

### టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్

### ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే శక్తి చంద్రబాబుకే సొంతం



మొలగవల్లి లో ప్రచారం నిర్వహిస్తున్న వీరభద్ర గౌడ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చే శక్తి చంద్రబాబుకే ఉందని ఆలూరు తెదేపా అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. బుధవారం ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మూడు గ్యాస్ సిలెండర్ లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు ఏడాదికి 20 వేల పెట్టుబడి సహాయం, వికలాంగులకు 6 వేలు, వృద్ధులకు,వితంతులకు 4 వేలు పెన్షన్ అందిస్తానని చెప్పారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, సర్పంచ్ మోహన్ రాజ్, ఎంపీటీసీ సునంద పటేల్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ లు రాం నాథ్ యాదవ్, కురువ జయరాం, శివస్వామి, అంజినయ్య, మాణిక్య, శీనప్ప, యంకన్న, వెంకటేష్, రామాంజనేయులు, జలందర్, నెట్టేకల్, ఐకాంత్, ఉశేని, నాగేష్, మురళి, మాణిక్య రెడ్డి, హనుమప్ప, జగదీష్, కిష్టప్ప, జానార్ధన్, నాగరాజు, నారాయణ, నరసప్ప, ఈరప్ప, గోపాల్, రామకృష్ణ లు పాల్గొన్నారు.

### ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి...

## ఎమ్మెల్యేగా నాన్నను గెలిపించండి

### కాటసాని మాధవి లత



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా నాన్నను గెలిపించాలని కాటసాని మాధవి లత అన్నారు. బుదవారం మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో రెడ్డి నగర్ ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి గత ఐదేళ్లలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాల అందించారని 13 న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నాన్నను ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ లోటరీ భాష సింగల్ విండో చైర్మన్ నాగ తిరుపాల్ వైసిపి నాయకులు జీకే వెంకన్న గోపరమణారెడ్డి గోపసుబ్బారెడ్డి గోపమోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ చిన్నాయన గుర్రాల చెన్నారెడ్డి మాజీ ఎంపిటిసి యువరాజు సుధీర్ కొమ్ము లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా గెలుపే మాలక్ష్యమంటూ యువత ప్రచారం

**– యువత భవిష్యత్‌కు దారి చూపిన నాయకుడు శిల్పా**



శిల్పా తరుపున ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి యువ నాయకులు మోమిన్ ముస్తఫా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఉన్నత చదువులు చదివి, ఉపాధిలేక తల్లడిల్లిపోతూ చెడు వ్యసనాలకు బాలనిసలవుతున్న యువతకు జాబ్ మేళా, క్రీడా కార్యక్రమలను నిర్వహించి యువత జీవితాల్లో వెలుగులు నింపిన శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించుకోవడమే లక్ష్యమంటూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే శిల్పన్న రాకతోనే మా జీవితాల్లో చిగురించాయని, సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతో మంది ఉపాధి దొరికిందన్నారు. పేదల బతుల్లో సంక్షేమాన్ని రుచి చూపించి అభివృద్ధి చేశారని, కన్నవారే పట్టించుకోని దీన స్థితిలో ఉన్న అవ్వతాతలకు అండగా నిలిచి బోసినవ్వులు నింపిన వైసిపిని గెలిపించుకొనేందుకు సైనికుల్లా పనిచేస్తామంటూ వైసిపి యువ నాయకులు మోమిన్ ముస్తఫా, మహాబూబ్ బాష, జడ్డుశ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన యువత ప్రచారంలో దూసుకపోతున్నారు. అనంతరం శిల్పా మాట్లాడుతూ నమ్మకంతో ఓటేసి గెలిపిస్తే యువతకు అండగా నిలిచి మరింత అభివృద్ధి చేస్తామని, యువత ఓశక్తి అని యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. రాష్ట్ర, నియోజకవర్గ భవిషత్ మీ చేతుల్లోనే ఉందని , అభివృద్ధి సంక్షేమ, కావాలంటే వైసిపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపైనే తొలి సంతకం : మాండ్ర



పీరుసాహెబ్‌పేట రోడ్డుషోలో మాట్లాడుతున్న మాండ్ర

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పైపాలం, నాగలూటి, పీరుసాహెబ్‌పేట గ్రామాలలో మాండ్ర శివానందరెడ్డి రోడ్డు షో నిర్వహించారు. మాండ్రకు గ్రామ గ్రామన అపూర్వ స్వాగత సంబరాలు కార్యకర్తలు ఏర్పాటు చేశారు. వైసీపీ ఐదేండ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నాశనం అయిందని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం పదేండ్లు చీకటిలోకి వెళ్ళిపోయిందని, మనం తప్పుచేసి ఒక్క ఛాన్స్ అని అడిగితే ఈ దుర్మార్గుడికి 2019లో ఓటు వేసి సీఎంను చేశారు. మరోసారి మోసపోకుండా టీడీపీ అభ్యర్థులైన గిత్తా జయసూర్యకు,బైరెడ్డి శబరమ్మకు గెలిపించుకుందామని 13వ తేది ఓటు ద్వారా రాష్ట్రాన్ని కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు. మీ భవిష్యత్తు మీ చేతులలోనే ఉంది ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలి మీతో పాటు మరో నలుగురు ఓట్లను టీడీపీకి వచ్చేలా చూడాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అసమర్థ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను మరియు ఎత్తిపోతల పథకాన్ని కూడా ఏర్పాటు చేస్తానని అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కరకట్ట మరమ్మత్తు చేయలేక నాలుగు సంవత్సరాలు అవుతుందని, చుట్టు ప్రక్కల రైతన్నలు మెట్ట పొలంపై జీవనం సాగిస్తున్నారని వర్షాలు లేక పంటలు దెబ్బ తింటున్నాయని, రిజర్వాయరులో నీళ్ళు ఉంటే రెండు పంటలు పండించుకుంటూ ఉండేవాళ్ళమని మరొకసారి ఆలోచించి ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తుతో పాటు మన భవిష్యత్తును కూడా కాపాడుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం పీరుసాహెబ్ పేటలో యువనాయకుడు దేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ నంద్యాల పార్లమెంట్ అభివృద్ధిపై మరియు నందికోట్కూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు పాటుపడుతున్న మాండ్ర శివానందరెడ్డి నాయకత్వంలో మనమందరం పోరాడి తెలుగుదేశాన్ని గెలిపించుకోవాలని గ్రామ నాయకుల హర్షధ్వానాలతో అతని స్పీచ్ అందరిని ఆకట్టుకుంది. జగన్ పంచభూతాల సాక్షిగా ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌పై దేరెడ్డి పంచసూత్రాలను గ్రామ ప్రజలకు వివరించాడు. అతను ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను విడమరిచి ప్రజలకు అర్థమయ్యేలా తెలియపరచి టీడీపీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక ఓటు ఎంపీ అభ్యర్థి అయిన బైరెడ్డి శబరమ్మకు మరొక ఓటు గిత్తా జయసూర్యను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, వడ్డె జయరాముడు, ఎడమకంటి రమేష్‌రెడ్డి, చిన్న భద్రారెడ్డి, నాగలూటి వడ్డె రవింద్రబాబు, చిన్న బాబుసా, రమణారెడ్డి, పైపాలం నాయకులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కురువ శివ, దేరెడ్డి మహేశ్వరరెడ్డి, యం. మహేశ్వరరెడ్డి, మహేశ్వరెడ్డి, యరబం ప్రమోద్‌రెడ్డి తదితర టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 09 మే 2024

# జగన్ ఓ నమ్మక ద్రోహి.. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు..

**గారడీ చేసే మంత్రి బుగ్గనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కండి.. కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి..**



హుసేనాపురంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కోట్ల

**ప్యాపిలీ,మేజర్ న్యూస్ :** వైకాపా ఐదేళ్ల పాలన లో రాష్ట్రం సర్వనాశనం అయిందని, సీఎం జగన్ ఓనమ్మకద్రోహిఅని డోన్ నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలో నిహుసేనాపురం, ఊటకొండ గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. హుసేనాపురంలో మురళీమోహన్‌రెడ్డి, ఎక్స్ ఆర్మీ తిమ్మారెడ్డి, గంగాధర్‌రెడ్డి చెన్నారెడ్డిల ఆధ్వర్యంలో కోట్ల సూర్యప్రకాశాడికి ఘన స్వాగతం పలికారు,ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లా డుతూ మంత్రి గారడి మాటలతో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఎద్దేవా చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆర్థిక మంత్రి బుగ్గనను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమారుడని ప్రజలు అవకాశం ఇస్తే ఒక ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారాని పేర్కొన్నారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరావుయాదవ్,మాజీ ఎంపీపీశ్రీనివాసులు,టీడీపీమండల్ అధ్యక్షు లు గండికోట రామసుబ్బయ్య,టీడీపీ సీనియర్ నాయకులు ఆర్ఇనాగరాజు , కేడీసీసీ డైరెక్టర్ సీమ సుధాకర్‌రెడ్డిచంద్రపల్లి ఆచారి, లక్ష్మీనారాయణ యాదవ్, మెట్టుపల్లి సుదర్శ న్, పెద్దపాయి సుధాకర్ రెడ్డి, సందీప్ మధు శేఖర్, బిజెపి నాయకులు దామోదర్ నాయుడు, వడ్డే మహారాజ్, కేసీ మద్దిలేటి, జనసేన బ్రహ్మం,హుస్సేనాపురం టిడిపి నాయకులు జనార్ధన్,శ్యాంకుమార్, శ్రీనివాసులు, ప్రహ్లాద, ఊటకొండ టిడిపి నాయకులు భాస్కర్, పాపయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం ఉమ్మడి ప్రభుత్వంతోనే



రోడ్ షోలో పాల్గొన్న ఇరిగెల, భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం అభివృద్ధి కావాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డిలు అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ మండలం హరివరం, క్రిష్టిపాడు, ఎర్రగుంట్ల, పేరూరు గ్రామాలలో ప్రజాగళం రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కావాలంటే ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైకాపా పాలనకు చరమగీతం పాడాలన్నారు. తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమం అంటూ మనకు పది రూపాయలు ఇచ్చి 100 దోచుకుంటున్నారన్నారు. ప్రజలు ఆలోచించాలని మంచికి పట్టం కట్టాలని మే 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియను, నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తు పై రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రజా గళం కార్యక్రమంలో లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, మిద్దె రాం పుల్లయ్య, టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల ముసుగులో ముస్లింలను దెబ్బతీసేందుకు కూటమి కుతంత్రం

**పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవిని గెలిపించాలని వెల్దుర్తి వైకాపా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు గట్టు ఆరిఫ్**



అభ్యర్థిస్తున్న వెల్దుర్తి మండల ముస్లిం మైనార్టీ నాయకుడు గట్టు ఆరిఫ్

**వెల్దుర్తి రూరల్ ,మేజర్ న్యూస్:** కూటమి కుతంత్రముతో ముస్లింలను దెబ్బతీసేందుకు ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పన్నాగం పడుతున్నారని వైకాపా వెల్దుర్తి పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు గట్టు ఆరిఫ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని ప్రతి ప్రతి వార్డులో ఉన్న ముస్లింల గడపగడపకు తిరుగుతూ ముస్లింలకు భరోసా ఇచ్చిన సెక్యులర్ లీడర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడం మన ధర్మమని ఆయన ముస్లిం మైనారిటీ ఓటర్లను అభ్యర్థించారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కిందన్నారు. మతపరమైన రిజర్వేషన్ ప్రచారం చేసి ఎన్డీఏ కూటమి ముస్లిం సమాజాన్ని దెబ్బ తీసే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని, వక్ఫ్బోర్డును తీసివేస్తామనే ప్రకటనలతో మైనార్టీలు కూటముపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 13వ తారీకున జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవికి ఫ్యాన్ గుర్తుపై ఒక ఓటు, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యకు ఫ్యాను గుర్తుపై ఒక ఓటు వేసి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ముస్లిం సోదరి,సోదరీమణులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఇదురు భాష, షఫీ, చికెన్ మౌలాలి, రహిమాన్ భాష, డాక్టర్ అమీర్, మహబూబ్ హుస్సేన్, హాఫీజ్ సాబ్, తాజుద్దీన్ ,హాఫీజ్, అబ్దుల్లా, హాఫీజ్ ఖాసిం, బంగ్లా షేక్షా, బంగ్లా షఫీ, హనీఫ్ ,అబ్దుల్, ముస్లిం మైనారిటీ వైకాపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి



వినతి పత్రాన్ని అందజేస్తున్న టిడిపి నాయకులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం తీవ్ర నష్టదాయకం అని, తక్షణం దీనిని రద్దు చేయాలని టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం టిడిపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టంతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందన్నారు. ఆ చట్టం ద్వారా భూ యాజమాన్య హక్కులను అన్యాక్రాంతం చేసేలా ఉన్నాయన్నారు. ప్రజల ఆస్తులను వైసీపీ నేతల పరం చేసేందుకే జగన్ కుట్రపన్నారని ఆరోపించారు. రైతాంగానికి వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హరిచంద్రా రెడ్డి,ఈదుల ప్రతాప్‌రెడ్డి,టిఎన్ఎల్ పుల్లయ్య,బ్రహ్మం,నరసింహ్మారెడ్డి,నర్సిరెడ్డి,చంద్రశేఖరరెడ్డి,విగ్నేశ్వరరెడ్డి,శంకర్ రెడ్డి,సింహాద్రి, నాజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సస్యశ్యామలం, అభివృద్ధే మా ధ్యేయం

**– తాగునీటికి శాశ్వత పరిష్కారం – కార్యకర్తలకు అండగా ఉంటా**
**– ఆస్పరిలో వీరభద్రగౌడ్‌కు జననీరాజనం – అడుగడుగున బ్రహ్మరథం**



మాట్లాడుతున్న వీరభద్ర గౌడ్

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారం చేపడితే ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని, ఆయన చేసిన అభివృద్ధిని సస్యశ్యామలంగా చేస్తానని టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మాజీ ఎంపిపి రత్నం కృష్ణయాదవ్ నేతృత్వంలో వీరభద్రగౌడ్‌కు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికి టీడీపీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు వీరభద్రగౌడ్‌కు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం జనార్ధన్ స్వామి, మారెమ్మ దేవాలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికెళ్ళి ప్రజాసమస్యలను తెలుసుకొని తాగునీటి సమస్యను శాశ్వత పరిష్కారం చేపడతానన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీ, మౌళిక సదుపాయాలు తీరుస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి సస్యశ్యామలం కోసం వేదావతి ప్రాజెక్టును నిర్మించి రైతుల రుణం తీర్చుకుంటానన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తామన్నారు.

**వైసీపీ నుండి టీడీపీలో చేరిక :** ఆస్పరి గ్రామంలో మైనార్టీ నాయకుడు, మాజీ కో–అప్షన్ మెంబర్ మాబుసాబ్ వైసీపీ నుండి 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. అలాగే బిల్లేకల్లు గ్రామంలో యాదవ్ సోదరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. బైలు పత్తికొండలో ఎస్సీ, బీసీ వైసీపీ నాయకులు 10 కుటుంబాలు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వీరభద్రగౌడ్ సమక్షంలో కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన తాలుక కన్వీనర్లు వెంకటరాముడు, వెంకప్ప, మాజీ ఎంపిపి రత్నమ్మ, తిమ్మన్న, యాగంటి కృష్ణ, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న, మాజీ సర్పంచు రామలింగప్ప, దేవరింటి కృష్ణ, వార్డుమెంబర్లు మహేష్, వీరేష్, హంపయ్య, జ్యోతి, రాఘవేంద్ర యాదవ్, మారేష్, సతీష్, నరసప్ప, జనసేన అరవిందు, తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డి శబరికి మద్దతు పలికిన చెరువుపల్లె గ్రామస్థులు



బైరెడ్డి శబరితో చెరువుపల్లె గ్రామవాసులు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరికే మా గ్రామం మద్దతు అని బనగానపల్లె మండలం చెరువుపల్లె గ్రామ సర్పంచ్ షేక్‌షావలి అన్నారు. బుధవారం నాడు చెరువుపల్లె నుంచి సొంత వాహనాల్లో నంద్యాలకు వెల్లి చెరువుపల్లె గ్రామస్థులు బైరెడ్డి శబరికి తమ మద్దతును తెలిపారు. కేంద్రం నుంచి నేరుగా గ్రామ సర్పంచ్ అకౌంటుకు నిధులు వచ్చేవని రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం సర్పంచ్‌నిధులు కూడా జగన్ పథకాలకు మల్లించి గ్రామ అభివృద్ధి కుంటుపడేలా చేశాడన్నారు. గ్రామాలకు నిధులు తెచ్చి అభివృద్ధి చేసే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుందని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకునేందుకు కలిసికట్టుగా పనిచేయాలని బైరెడ్డి శబరి సూచించారు.గ్రామ పెద్దలు, సాకే చంద్రుడు, రాజమ్మగారి పెద్ద బాష, గొల్ల వెంకటసుబ్బయ్య, చిన్నస్వామి, ఆదిరెడ్డి, సాయిబాబ, పాల్గొన్నారు.

# సీఎం జగనన్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించుకొని ఓటేయాలని వైఎస్సార్సిపి పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అటుకెలగుండు, నలకదొడ్డి, దేవనబండ, మండిగిరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వంలో నవరత్న పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరిందన్నారు. నాడు– నేడుతో పాఠశాలలు, పేదలకు ఇళ్లస్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణం,సీసీ రోడ్లు, సచివాలయాలు, ఆర్బీకెలు, హెల్త్ సెంటర్లు, తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వసేవలను ఇళ్ల వద్దకు చేర్చిన ఘనత జగనన్నదేనన్నారు. జెడ్పిటీసీ సభ్యురాలు ఉరుకుందమ్మ, పార్టీ నాయకులు బాబుల్ రెడ్డి, కృష్ణ, మండల కన్వీనర్ కారం నాగరాజు, సర్పంచు మస్తానమ్మ, ఎంపిటీసీ శ్రీనివాసులు, పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి.. మాండ్ర



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల, వీరాపురం, కొత్తపల్లి, బావాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానంద రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ ఒక్క చాన్స్ పేరుతో గెలిచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినట్లు తెలిపారు. ఎక్కడా అభివృద్ధి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంనకు ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మానిఫెస్టోను వివరించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధార నాన్ లోకల్ అభ్యర్థి అన్నారు. ఆయన గెలిచినా, ఓడినా అందుబాటులో ఉండని హైదరాబాదు, కడపలో నివాసం ఉంటారన్నారు. నిత్యం ప్రజల మధ్యవుండే టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్యను ఓట్లు వేసి గెలిపించాలన్నారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు.మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జి నీలస్వామి గౌడ్, జడ్ లింగస్వామి గౌడ్, వెంకట రెడ్డి, నాగేశ్వర యాదవ్, జానకిరాముడు, సహదేవుడు, శివారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ మోటివేషన్ స్పీకర్‌గా కేడీజే బాబు




**కర్నూలు, మేజర్ న్యూస్ :** ఉత్తమ మోటివేషన్ స్పీకర్‌గా కేడీజె బాబు ఎంపికయ్యారు. నల్గొండలో జరిగిన ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ రెండు రోజుల తరగతుల కార్యక్రమంలో సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్ హాజరై సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు యువత ఉన్నత స్థానానికి మంచి భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న మంచి మార్గంలో నడిచే విధంగా తమ వంతుగా ఎంతో కృషి చేస్తూ విద్యావిద్యార్థుల అభివృద్ధిలో విద్యార్థులు యువత పాత్ర ఎంతో కీలక మైనదన్నారు. వారిని సన్మార్గంలో నడిచే విధంగా మోటివేషన్ చేయడం స్వాగతించ తగినదన్నారు. మోటివేషన్ స్పీకర్ కేడీజే బాబును అభినందించారు,కే డి జే బాబు మాట్లాడుతూ నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న తపనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను అన్నారు ఇంకా విద్యార్థులను వారి మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆలోచనతో 2024సం, మే నెల నుంచి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు ఇంకా ఎంతోమంది ట్రైనర్లుగా తయారై సమాజంలో మార్పు తీసుకురావాలని తెలిపారు. ఈ అవార్డు తనకు దక్కినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ ఇంపాక్ట్ డైరెక్టర్ చెన్నయ్య గౌడ్ శ్యామ్ రాథోడ్ సరిత మరియు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జననేత జగనన్నకే పట్టం కట్టండి..

**మాయదారి చంద్రబాబునాయుడు మాటలు నమ్మవద్దండి**

**సూపర్ సిక్స్ పథకాలు అన్ని ఒట్టివే..**

**వైకాపా యువ నాయకుడు కే. రామ్మోహన్ రెడ్డి**


అభ్యర్థిస్తున్న వైకాపా యువ నాయకుడు కే రామ్మోహన్ రెడ్డి

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** జననేత జగనన్నకే మరొకసారి ఓటు వేసి వేయించి ముఖ్యమంత్రిగా రెండవసారి పట్టం కట్టాలని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి తనయుడు వైకాపా యువ నాయకుడు కే .రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్‌నగరం మజరా గ్రామమైనఎల్ తాండ, దాసరి దొడ్డి గ్రామాలలో సచివాలయల గృహసారధుల కన్వీనర్, మాజీ జెడ్పిటిసి దేశాయ్ సమీర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 13వ తారీకున జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రెండు ఓట్లు వేసి అఖండమైన మెజారిటీతో కంగాటి శ్రీదేవిని గెలిపించాలని ఓటర్లను కోరారు. జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాల ద్వారా ఆనందంగా ఉన్నారన్నారు. వైయస్సార్ ప్రభుత్వం గ్రామ వార్డు వాలంటీర్ వ్యవస్థ ద్వారా అన్ని సంక్షేమ పథకాలు ప్రజల ఇళ్ల వద్దకే చేరవేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అంటూ వట్టి హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారన్నారు. 2014 లో అమలు కాని హామీలను ఇస్తూ కూటమి ద్వారా ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం లోకి రావడానికి చూస్తున్నారని అది సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్ల, పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వల్ల వెల్దుర్తి మండలం లోని ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆ గ్రామ ప్రజలు అన్నారు. ఏది ఏమైనా ఈ నెల 13వ తారీకున జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఆయా గ్రామ ప్రజలను కోరారు.

# నంద్యాలను నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తా

**– ప్రజా గళంలో ఫరూక్**


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఫరూక్, భూమా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలోనే నంద్యాల నియోజకవర్గాన్ని నెంబర్‌వన్‌గా అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. బుధవారం ఆయన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందం డ్డితో కలసి వెంకటేశ్వరపురంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపిపి జ్వాలా తిరుమలేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, సురేష్, శ్రీనివాసులు, కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో టీడీపీ మేనిఫెస్టోను అందించారు. ఫరూక్ మాట్లాడుతూ ఐదు కోట్ల ప్రజలకు టీడీపీ మేనిఫెస్టో భరోసా అన్నారు. మొదటి సంతకం డిఎస్సీపై పెడతారన్నారు. భూ హక్కు చట్టం రద్దు చేస్తామన్నారు. వృద్ధాప్య పెన్షన్‌రూ. 4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు అందిస్తామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. వాలంటీర్లకు రూ. 10 వేలు, ఉచిత ఇసుక, అన్నా క్యాంటిన్, బిసి రక్షణ చట్టాన్ని అమలు చేస్తామన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. తెలుగుదేశం హాయాంలోనే నంద్యాల అభివృద్ధి చెందిందన్నారు. భూమా, ఫరూక్‌లు పోటీ పడి అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లోకేష్‌రెడ్డి, మాబు వలి, మనోహర్‌రెడ్డి, జయసింహారెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, చైతన్య రెడ్డి, బోగేశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, కమాల్, మణిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి చేసిన వైకాపాకు పట్టం కట్టండి


రోడ్డు సోలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని, భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి చేసిన వైకాపా ప్రభుత్వాన్ని మరల ఆదరించాలని ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని అన్నారు. బుధవారం రుద్రవరం మండలంలోని మందలూరు, చందలూరు గ్రామాలలో కుటాల మాలయ చైర్మన్ పుట్టాలమ్మ ఆలయ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సల్ప వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డిలతో కలిసిరోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైకాపా అభ్యర్థి గంగుల నాని మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సంక్షేమం పెద్ద ఎత్తున అభివృద్ధి వైకాపా పాలనలోనే జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లోకే ప్రజలకు జవాబుదారితనం ఉండే విధంగా చేయడం జరిగింది అన్నారు. మరలా ఒకసారి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు పై వేసి తనను, ఎంపీ అభ్యర్థి పూజ బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ తాలూకాలో మరింత పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే గంగుల నానిని, నంద్యాల ఎంపీ పూజ బ్రహ్మానంద రెడ్డి లను మళ్లీ ఒకసారి గెలిపించాలన్నారు. ఈ రోడ్ షోకు విశేష స్పందన లభించింది.

# వీరశైవులకు అండగా తెలుగుదేశం: టీజీ భరత్


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వీరశైవులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లో బుధవారం నిర్వహించి వీరశైవుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నాగరాజుతోపాటు కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడతూ వీరశైవులను ఓబీసీలో చేర్చేందుకు తమ ప్రభుత్వం వచ్చాక చొరవ తీసుకుంటామన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి కావాలన్నా, హైదరాబాద్ లాంటి రాజధాని కావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 4తేదీ తర్వాత వైసీపీ పనైపోతుందన్నారు. కర్నూలులో వీరశైవులకు ముందుండి సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. శ్రీశైలం పాదయాత్ర వెళ్లే వీరశైవులకు కోసం తమ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ వసతి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. దీంతోపాటు కర్నూలులో వీరశైవుల కోసం కమ్యూనిటీ హాల్ కట్టించేందకు చొరవ తీసుకుం టానని తెలిపారు. నగరంలో బసవేశ్వరస్వామి విగ్రహం తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు. ఐదేళ్లలో కర్నూలుకు మంచి అభివృద్ధి అందిస్తానని మాటిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వీరశైవులందరూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర కన్వీనర్ శివరాజ్, వీరశైవ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, ఉపాధ్యక్షులు వీరశేఖరప్ప, పవన్, మల్లికార్జునయ్య, కుమార్, మహేష్, చంద్రశేఖరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో చరిత్ర సృష్టించనున్న జగన్ – ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ చరిత్ర సృష్టించనున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. మూడు ముక్కల పార్టీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. కూటమి పార్టీలు జత కట్టిన వైసీపీ విజయం ఖాయమన్నారు. బుధవారం 41వ వార్డులో కౌన్సిలర్ పున్నా రాజేశ్వరీ, పున్నా శేషయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే,పోచా జనార్ధన్‌రెడ్డి, ఆర్‌జిఎం విద్యా సంస్థ చైర్మెన్ మిద్దె శివరాంలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో జగన్ నూతన అధ్యాయాన్ని లిఖించారన్నారు. నంద్యాలలో వైసీపీ జెండాను ఎగురవేస్తామన్నారు. నంద్యాలలో అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాల్‌మిల్లు అమీర్,శశికళారెడ్డి,వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, గఫూర్, వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వర్లు,రహంతుల్లా,శ్రీను, వెంకటాద్రి, తులసికృష్ణ, మోహన్, ప్రసాద్ పాల్గొన్నారు.

**పేదలజీవితాలతో రాజకీయం తగదు – ఎమ్మెల్యే శిల్పా :** పేదల జీవితాలతో చంద్రబాబు రాజకీయం తగదని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పోచా జనార్ధన్‌రెడ్డితో కలసి గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామంలో పిపి నాగిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చిన్న నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నోటిఫికేషన్‌కు ముందు సంక్షేమ పథకాలకు విడుదల చేసిన నగదును అందకుండా అడ్డుకున్నారన్నారు. 2019లో పసుపు, కుంకుమ క్రింద నగదును ఇస్తే వైసీపీ అడ్డుకోలేదని గుర్తు చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


మేనిఫెస్టోను అందిస్తున్న దృశ్యం


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు – శిల్పా నాగినిరెడ్డి, ధరణిరెడ్డి :** శిల్పా కుటుంబం రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని శిల్పా నాగినిరెడ్డి, ధరణిరెడ్డిలు అన్నారు. నంద్యాల మండలం మిట్నాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకుందని వైసీపీ చేపట్టిన మంచిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. ఎమ్మెల్యే శిల్పా మూడు సంవత్సరా ల్లో నంద్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, నందిరెడ్డి,రాజేశ్వరరెడ్డి, మణిమోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శివ ప్రసాద్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, మౌలానా, మౌలాలమ్మ, నాగిరెడ్డిలు పాల్గొన్నారు. అలాగే 37వ వార్డులోని నందమూరినగర్, సంజీవనగర్‌లో కౌన్సిలర్ సంజిదా, ఇన్‌చార్జి యూసుఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న జగన్‌ను చంద్రబాబు అడ్డుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాలి బాష, దీపక్, లింగమయ్య, ఇమ్రాన్, ఫరూక్, పక్కీర్ సా, జావీద్, నవాజ్, చందు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరు మండలంలో 45,820 మంది ఓటర్లు నమోదు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో2024 సంవత్సరంకు గాను 45820నమోదు అయినట్లు ఎన్నికల అధికార వర్గాలు తెలిపాయి. అందులో పురుషులు మొత్తం 22635 కాగా మహిళలు 23183మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. అయితేపురుషులుకంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారన్నారు. పీకలబెట్టాలో 435.బాపులదొడ్డి 732. గవిగట్టు. 1617 హులికన్వీ578. బసల దొడ్డి 2029.ఓమ్ నగర్ 839.చిన్నతుంభళం. 3.570. ముచ్చిగేరి.1244.నౌలకల్.1159.మేకడోనా.1617.కల్లుకుంట. 4193. పెద్దకడబూరు. 6.646. చిన్నకడబూరు. 1497. రంగాపురం.1033.తారాపురం.878.కంభళదిన్నే.2418.జాలావాడీ2.339.కంభళదహాల్.2387.హెచ్.మురువణీ గ్రామంలో 4699 దొడ్డిమేకల గ్రామంలో 1853.గంగులపాడు872.రాగిమాన్ దొడ్డి గ్రామంలో 787హనుమాపురం.1730 ఓటర్లు ఉన్నట్లు వారు తెలిపారు.

సూర్య



## రోడ్డుకు అడ్డంగా

# వాలిన చెట్టు

– పట్టించుకోని అధికారులు

– ప్రమాదాల భారిన పడుతున్న వాహనదారులు



మహానంది సమీపంలోని పాలేరువాగు వద్ద రోడ్డుకు అడ్డంగా పడివున్న చెట్టు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది సమీపంలోని పాలేరు వాగు గడ్డపై చెట్టు రోడ్డుకు అడ్డంగా నేలవాలి వాహనదారులను ప్రమాదాలకు గురిచేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. మహానంది నుండి గాజులపల్లె వైపు వెళ్లే దారిలో రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉంది. దానికితోడు ఈ చెట్టు పాలేరువాగు మలుపు వద్ద రోడ్డుకు పూర్తిగా అడ్డు పడడంతో అటు ఇటు వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యుత్తు లైన్లకు అడ్డు వస్తుందని చెట్టును కొట్టివేయడంతో అదికాస్త రోడ్డుకు అడ్డంగా పడిందని అటు ఆర్అండ్‌బి, విద్యుత్తు అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పట్టించుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ దారి వెంట ప్రతినిత్యం మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులతో పాటు మహానంది మండలం నుండి పంట రవాణా జరుగుతుందని అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు

- యువతకు ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం..



మహిళకు కాంగ్రెస్ మేనిఫెస్టో చూపుతున్న నవీన్‌కిషోర్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** దేశ భవిష్యత్తు మారాలంటే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు.బుధవారం ఆలూరు నియోజకవర్గంలోని రామదుర్గం,హత్తి బెళగల్ గ్రామాలలో వారు సుడిగాలి పర్యటనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి విభజన హామీలు నెరవేరాలంటే ప్రత్యేక హోదా రావాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యమని రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు. వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో ముందుకు పోవాలని తన తండ్రి ఆశయాల కోసం సొంత అన్నను ఎదిరించి పోటీ చేస్తుందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో నగరడోన,వేదావతి రిజర్వాయర్ లతో పాటు ఎల్ఎల్‌సి కెనాల్ కు తూము ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రతి ఇంటికి కొళాయి అందుస్తామని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలలు రంగులు వేసి నాడు నేడు అన్నారని కానీ విద్యార్థులు చదువుల్లో మాత్రం నాణ్యత లేదన్నారు. ప్రతి ఇంటికి 500 కే గ్యాస్ సిలెండర్ అందిస్తామన్నారు.నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని అలాగే పెట్రోల్,డీజిల్ ధరలు కూడా తగ్గిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సంపత్,లక్ష్మన్న,గుండన్న, హనుమప్ప లు పాల్గొన్నారు.

## టీడీపీకి మీ ఓటు.. అభివృద్ధికి తోడ్పాటు

– మాజీ మంత్రి కేఈ ప్రభాకర్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మీరు టీడీపీకి ఓటు వేస్తే అభివృద్ధికి నాంది పలికినట్లేనని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రాంపల్లి, చెన్నంపల్లి, కడమకుంట్ల, గిరిగెట్ల, రాతన గ్రామపంచాయతీలతోపాటు వాటి మజారా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్‌గౌడ్, టీడీపీ నాయకులు బత్తిన వెంకటరాముడు, ఈశ్వర్‌రెడ్డి, తిమ్మయ్యచౌదరి, మనోహర్‌చౌదరి, సురేష్‌చౌదరి, క్రిష్ణమూర్తిచౌదరి, శివరాముడు, మధుబాబు, వెంకటపతి, కొమ్ము వెంకటేష్, మాబాష, రాజేంద్రగౌడ్, రాంపల్లి తిరుపాల్‌నాయుడు, సోమశేఖర్‌గౌడ్, పకీరప్ప, ఏకాంతు, చక్రపాణి, కొత్తూరు నాగరాజు, నక్కల దామోదర్, బాషబాష, రాము, నారాయణగౌడ్, నక్కల రమేష్, ఎర్రమీసాల సుంకన్న, గిరిగెట్ల మల్లికార్జున, సత్యప్రకాస్, రాతన ఈరమ్మ వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్, కేఈ శ్యామ్‌కుమార్‌లు మాట్లాడుతూ 13న జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, టీడీపీ నాయకులు శ్రీనివాసులుగౌడ్, రాంపురం కొట్టాల వెంకటరాముడు, మిద్దె వెంకటేష్, రవి, లక్ష్మణస్వామి, సంగాల క్రిష్ణ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు

# ప్రజలు సిద్ధం: టీజీ భరత్



భరోసా యాత్రలో ప్రజలతో మాట్లాడున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి):** తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని వన్‌టౌన్, పెద్దఅమ్మవారిశాల, పూలబజార్, మించిన్‌బజార్‌లలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టి ప్రజలను కలిశారు. ఈవీఎం మిషన్‌లలో 3వ నంబర్ సైకిల్ గుర్తు ఉంటుందని ఆయన ప్రజలకు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కర్నూలులో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే స్థానికంగా ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి నగరాన్ని స్మార్ట్‌సిటీ చేస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకవచ్చి ప్రజలకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ప్రజల ఆదాయం పెరిగేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేస్తేనే సరైన నాయకుడు గెలిచేందుకు అవకాశం ఉంటుందని టీజీ భరత్ ప్రజలతో చెప్పారు.

## శ్రీ మహారాజ యోగరుద్ర

# పాశుపద చండీ సహిత సుదర్శన హోమం

– లోకకల్యాణం కోసం హోమం



శబరి దంపతులను ఆశీర్వదిస్తున్న పండితులు



స్వామి అమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, నంద్యాల భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో శ్రీమహారాజ యోగ రుద్ర పాశుపత చండీ సహిత సుదర్శన హోమం నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయం ఆవరణంలో వేద పండితులు సుదీంద్రాచార్యులు, పవన్ శర్మల పర్యవేక్షణలో వేద పండితులు చండీ సహిత సుదర్శన హోమం వేదొక్తంగా నిర్వహించారు. హోమంలో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త శివచరణ్‌రెడ్డిలు అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బైరెడ్డి శబరి దంపతులకు వేద పండితులు అర్చన, అభిషేకం, కంకణధారణ, హోమం పూజలు చేయించి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా బైరె డ్డి శబరి, శివచరణ్‌రెడ్డిలు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలతో పాటు లోక కల్యాణం కోసం నంద్యాలలో శ్రీమహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత సుదర్శన హోమం భక్తిశ్రద్ధలతో వేద పండితులతో నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు వెంకటరామాంజి, ప్రధాన కార్యదర్శి నగరడోన సుధీర్‌శర్మ, మల్లిక, రేణుకలు బైరెడ్డి శబరి దంపతులను ఆశీర్వదించగా ఘనంగా సత్కరించారు. ఈపూజల్లో రిటైర్డ్ న్యాయవాది శివప్రసాద్, రవినాథరావు, భరద్వాజశర్మ, రావినూతల దుర్గాప్రసాద్, బాలమురళీకృష్ణ, మనోహర్ శర్మ, సాయిశర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఒంటిమిట్ట శ్రీసీతారాముల వారి తలంబ్రాలు, అక్షింతలు అందజేశారు.

## తండ్రి కోసం కుమార్తె ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని మాధవిలతారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తండ్రి కోసం కుమార్తె ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె కాటసాని మాధవిలతారెడ్డి బుధవారం కల్లూరు మండల పరిధిలోని తడకనపల్లెలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు ఓటు వేసి వేయించి కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచాని సోమప్ప సాధనలో పనిచేస్తా..!

- చేనేత బిడ్డగా నన్ను ఆశీర్వదించండి
- చేనేత పరిశ్రమలు సాధించి పెడతా..
- చేనేతలు మరోసారి తప్పు చేయకండి
- ఎమ్మిగనూరు చేనేతల సభల్లో బుట్టారేణుక





**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** చేనేతపురి ఎమ్మిగనూరులో ఒకసారి మాచాని శివన్నకు 1989 వ సంవత్సరంలో అవకాశం వస్తే స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓడిపోయారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చేనేతలు ఎంత వెనుకబడ్డాము ఒక్కసారి ఆలోచించండి. చేనేత బిడ్డగా మరోసారి తనకు అవకాశం ఇచ్చిన మన జగనన్నకు ఇక్కడి చేనేతలు కానుకగా పంపాలని ఎమ్మిగనూరు చేనేతలను కోరారు..బుధవారంపట్టణంలో తేరు బజార్ నందు 1,2,34 వార్డులు, సంజీవ్ నగర్ దగ్గర 32,33, వార్డులు, యం.ఎస్ నగర్ దేవాలయం దగ్గర 31,30, వార్డుల ల లో చేనేతల ఆత్మ గౌరవ గర్జన సభ నిర్వహించారు. ఈ చేనేత గర్జన సభలకు చేనేతలు తండోపతండాలుగా తరలివచ్చారు. చేనేత ఆత్మగౌరవ సభలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ 1989 లో చేనేతలకు వచ్చిన అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోలేదు మళ్లీ 34 సంవత్సరాల తర్వాత ఈ అవకాశాన్ని మీరందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకొని చేనేత ఆడబిడ్డ అయిన నన్ను గెలిపిస్తారని, చేనేత అయిన నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి, అసెంబ్లీలో చేనేత ల సమస్యలను గళం విప్పుతానని, తాత గారైన మన మాచాని సోమప్ప మాదిరిగా ఎమ్మిగనూరుకి సేవ చేసుకుంటానని, ఎమ్మిగనూరును ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతా అన్నారు ఇందుకు చేనేతలందరూ ఒకే తాటిపై నిలబడి చేనేత బిడ్డ ఆయన నాకు ఓటు వేసి వేయించాలని అభ్యర్థించారు. మే 13 న జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆయిన నాకు ,ఎంపీ అభ్యర్థి అయిన బీవై రామయ్యకు, రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ చైర్మన్ వై రుద్ర గౌడ్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు బి.ఆర్ బసిరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.